విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

సోమవారం 07 జూలై 2025 | 8 పేజీలు

సుపరిపాలనకు.. సమస్యల ఏకరువు

- ఏడాది పాలనపై కూటమి నేతలు ఇంటింటి ప్రచారం
- అమలు కాని సూపర్‌సిక్స్ పథకాలు
- రేషన్‌కార్డు, పెన్షన్‌లపై ఫిర్యాదులు
- పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్యలు
- విస్తృతంగా పర్యటిస్తున్న టీడీపీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో సుపరిపాలన పేరుతో ఏడాదిపాటు చేసిన అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం చేస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటు అన్ని నియోజకవర్గాల్లో పలు సమస్యలపై ప్రజలు ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల్లో ఇప్పటి వరకు ప్రభుత్వం కేవలం మూడు పథకాలను మాత్రమే అమలు చేసింది. ఇంకా మరో మూడు పథకాలు అమలుకు నోచుకోలేదు. దీనికి తోడు ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా నేటికీ కొత్తవి రేషన్‌కార్డులు, పెన్షన్‌లు పంపిణీ జరగలేదు. జిల్లాలో వేలాది మంది రేషన్‌కార్డులు, పెన్షన్‌ల కోసం, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. మరోపక్క జిల్లాలో ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య వెంటాడుతుంది. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలో ఇప్పుడిప్పుడే రోడ్లు, డ్రైనేజీ కాలువలు మంజూరై ప్రారంభ దశలో ఉన్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటీ అమలవుతున్న నేపథ్యంలో ఒక్కసారిగా ప్రజల వద్దకు వెళ్లి ఎమ్మెల్యేలు వారి అభిప్రాయాలను అడుగుతుంటే పాజిటివ్‌తో పాటు విమర్శలు కూడా ఎదురవుతున్నాయి. గత వైసీపీ పాలనకు, ఏడాదిలో కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించినప్పటికీ ఎమ్మెల్యేల ముందు వారి సమస్యలను విన్నవించు కుంటున్నారు. ముఖ్యంగా మిగతా 2 లో ...

'పేరెంట్-టీచర్ మీటింగ్' విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మెగా పీటీఎం 2.0 కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆ మేరకు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పేరెంట్-టీచర్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 10 వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా మండలాల్లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారులు, ఎంఈఓలు ఎంపిడిఓలు, తహశీల్దార్లు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో స్వయంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి కార్యక్రమానికి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఇతర ప్రజా ప్రతినిధులను, పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు ఇవ్వాలన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

ఒంగోలు వైసీపీ జిల్లా పార్టీ ఆఫీస్‌లో జగ్జీవన్ రామ్ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మెన్ మాదాసి వెంకయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

-విశాలాంధ్ర, ఒంగోలు :

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బాపట్ల : ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చారు. ఆదివారం బాపట్లలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సీఐటీయూ, ఐఎఫ్టీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాల కార్యదర్శులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు వాటి అనుబంధ సంఘాలతో పాటు స్వతంత్ర ఫెడరేషన్లు కలిసి వచ్చే సంఘాలతో సమ్మెలో పాల్గొనాలని కోరారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రం బాపట్ల, అన్ని నియోజకవర్గ స్థాయిలో, పట్టణాల్లో బైకు ర్యాలీ చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే 9వ తేదీన ఉదయం ధర్నాలు, ర్యాలీలు నిర్వహించి మధ్యాహ్నం వరకు ఆటోలు నిలిపివేయాలని సూచించారు. ఈ సమ్మెలో మున్సిపల్, సివిల్ సప్లయి కార్మికులు, హమాలీలు, బ్యాంకు, ఇన్సూరెన్స్ ఉద్యోగుల సిబ్బందితో పాటు అంగన్వాడీలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్. మజుందార్, ఐఎఫ్టీయూసీ రాష్ట్ర నేత మేకల ప్రసాద్, ఐఎఫ్టీయూసీ జిల్లా నేత దోనెపూడి రవి, ఏఐటీయూసీ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, సీఐటీయూ బాపట్ల టౌన్ కార్యదర్శి కె.శరత్, గిరి పాల్గొన్నారు.

పీఆర్సీ జాప్యంపై ప్రభుత్వ వైఖరి గర్హనీయం

- తక్షణమే 30 శాతం ఐఆర్ ప్రకటించాలి
- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -ఒంగోలు : ఉద్యోగుల పన్నెండవ పీఆర్సీపై ప్రభుత్వ వైఖరి గర్హనీయమని, మౌనం వీడి వెంటనే కమీషన్‌ను నియమించి, 30శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ని ప్రకటించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆగ్రహం చవిచూడక తప్పదని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. ఆదివారం ఒంగోలులోని సీపీఐ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు కె.యర్రయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ 11వ వేతన సవరణ గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ కమీషన్ నియామకం పట్ల దృష్టి సారించకపోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి మిగతా 2 లో ...

సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే వేగేశన భేటీ

విశాలాంధ్ర - బాపట్ల : ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాసంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్బంగా బాపట్ల నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి ముఖ్యమంత్రికి నరేంద్ర వర్మ వివరించారు. సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రికి నరేంద్ర వర్మ తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారిగా చెప్పట్టే రూ. 97,18,00,000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల కోసం సిద్ధం చేసిన ప్రణాళికలు, ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి నరేంద్రవర్మ అందజేశారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే పీ4లో భాగంగా పట్టణంలోని బేతనికాలనీలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమశ్రీలను నరేంద్రవర్మ దత్తత తీసుకున్న విషయంని ప్రస్తావించి వర్మను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

ముమ్మరంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు'

విశాలాంధ్ర-ఒంగోలు : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ప్రజలతో మమేకమై ముమ్మరంగా పర్యటిస్తున్నారు. ఆదివారం ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ సరస్వతి శిశుమందిర్ స్కూల్ మరియు 48వ డివిజన్ చంద్రయ్య నగర్ నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒంగోలును నంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

విశ్రాంతి షెల్టర్ ప్రారంభించిన 'దద్దాల'

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రయాణికుల విశ్రాంతి షెల్టర్ ను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఇట్లాంటి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయటం అభినందనలు అన్నారు. ఈ సందర్భంగా దద్దాల దాతలను అభినందించారు. బస్సుల రాకపోకలు తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువసేపు వేచిఉండేందుకు ఉపయోగపడతాయని అన్నారు. ముందుగా శ్రీ పోలేరమ్మ మరియు చౌడేశ్వరి దేవి ఆలయాలలో ఇంచార్జి దద్దాల నారాయణ ప్రత్యేక పూజలు చేశారు. దద్దాలని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిల్ల నాగమణి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, భువనగిరి వెంకటయ్య, మిత్తికాల గురవయ్య, పల్నాటి భాస్కర్ రెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బత్తుల దేవరాజు, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, తమ్మనేని శివరామిరెడ్డి, వసంతరాజు, అటేలయ్య, పులిమి ఆదినారాయణ, దుద్దుకూరి శ్రీను,రేగలగడ్డ నాగరాజు, ధనేంకుల వెంకటరాజు, ధనేంకుల శ్రీను, ధనెంకుల పార్శు, చింతన బోయిన కొండయ్య, దరిశి నాగరాజు, ఆశం చిన్న బాలిరెడ్డి, కుర్ర వెంకటనారాయణ, జొన్న కోతల నరేష్, ధనేంకుల నాగార్జున, ధనెంకుల చిన్న నాగయ్య, మర్రి రామయ్య, వేల్పుల లక్ష్మీనారాయణ, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్సీ జాప్యంపై ప్రభుత్వ వైఖరి గర్హనీయం

(మొదటిపేజీ తరువాయి)

అయినప్పటికీ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. డిఎలు,పీఆర్సీ,ఐఆర్ ల విషయంలో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనతో రగిలిపోతున్నారన్నారు.ఇదే వైఖరిని కొనసాగిస్తే మాత్రం ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.రమణారెడ్డి, బి.వెంగళరెడ్డి, చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేయాలే తప్ప ప్రత్యామ్నాయాలైన జిపియస్,యుపియస్‌లను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. పాఠశాలల పునర్విభజన ప్రక్రియ కారణంగా చాలా పాఠశాలల్లో ఖాళీలు ఉన్నందున డిఎస్సీలో పోస్టుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీచర్లతో బోధనేతర కార్యక్రమాలు చేయించబోమని చెప్పి,మెగా పిటిఎం, కమిటీల ఏర్పాటు మరియు శిక్షణల పేరుతో బోధనాకార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు. మెగా పిటిఎం కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధంలేని ఒకరిని విట్ నెస్ అధికారిగా నియ మించకోమనడం విడ్డూరంగా ఉందన్నారు. పాఠశాలలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఐచ్ఛికశెలవుల విషయంలో కూడా గందర గోళాన్ని సృష్టించడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పిల్లలకు లేకుండా కేవలం టీచర్లు మాత్రమే ఐచ్ఛికశెలవులు వాడుకోమనడం విచిత్రంగా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల విషయంలో ఇదే వైఖరిని కొనసాగిస్తే ఊహించని ఉద్యమాలు చేపట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యాయవాణి కన్వీనర్ హజరత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదు

కొండపి పోలీస్ స్టేషన్ తనిఖీలో ఎస్పీ

విశాలాంధ్ర-కొండపి : శాంతి భద్రతల విషయంలో పోలీసులు రాజీ పడకుండా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కొండపి పోలీస్ స్టేషన్ని శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి కొండేపి పోలీస్ స్టేషన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు పోలీసు సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఆర్ దామోదర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకూడదని, చెడునడత గలిగిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో బీట్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సిబ్బందిని కేటాయించి వాటిని అరికట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని, ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థినిలకు స్కూలు, పాఠశాలలో అవగాహన కల్పించాలని, శక్తి యాప్, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొండేపి సీఐ సోమశేఖర్ మరియు సిబ్బంది ఉన్నారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఈ నెల 9వ తేదీన కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను, చట్టాలను హరించే లేబర్ కోడ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. కనీసపు వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ప్రభుత్వం ప్రవేట్ సంస్థల్లో అమలు చేయాలి. ఎన్పిఎస్, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. ప్రభుత్వ రంగా సంస్థల్లో ప్రైవేటీకరణ ఆపాలి. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పిఎఫ్, ఐఎస్ఐ, గ్రాట్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరలు చట్టబద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హనీఫ్, కొమ్మలంపాటి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

విశాలాంధ్ర-పామూరు : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయురాలుగా గండికోట పద్మావతి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పలురు వక్తలు కొనియాడారు. మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని ఎస్టీ కాలనీ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గండికోట పద్మావతి పదవీ విరమణ అభినందన సభ శ్రీనివాసరాజు అధ్యక్షతన స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం అత్యంత వైభవముగా నిర్వహించారు. పద్మావతి అభినందన సభలో వందలాది మంది ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, పాల్గొని పద్మావతి, రంగారావు దంపతులను ఘనముగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ పద్మావతి ఉపాధ్యాయురాలుగా భర్త చెన్నుపాటి రంగారావు బీసీ హాస్టల్ వార్డెన్గా దంపతులు ఇరువురు అంకితభావంతో విద్యాభివృద్ధికి కృషిచేసి ప్రజల మన్ననులు పొందారున్నారు. దంపతులు ఇరువురు తమ పూర్తి కాలం సర్వీసులో ఎలాంటి రిమార్కులు లేకుండా పై అధికారుల చేత ప్రశంసలు పొందిన పద్మావతి రంగారావు దంపతులు అభినందనీయులని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, రిటైర్డ్ ఎక్సైజ్ డి.ఎస్.పి సాయి బాబా, ఈఓఆర్డి జి అరవిందా రెడ్డి,పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, మండల కో ఆప్షన్ షేక్ కాజా నాయబ్ రసూల్, ఉప్పలపాటి హరిబాబు, డాక్టర్ గద్దె ఏడుకొండలు పాల్గొన్నారు.

సుపరిపాలనకు..సమస్యల ఏకరువు

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలులో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నగరంలోని అన్ని డివిజన్లలో ఉదయం, సాయంత్రం పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో ఎక్కువగా నివేశన స్థలాలు, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వీటితో పాటు నగరంలో తాగునీటి ఎద్దడిపై కూడా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఏడాదిలో ఒంగోలు నగరంలో రోడ్ల విస్తరణ, కొత్త రోడ్ల ఏర్పాటు, డ్రైనేజీ పూడికతీత పనులు జరుగుతున్న తీరుపై కూడా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూపర్ సిక్స్ పథకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పదేపదే చెప్పినప్పటికీ నేటికీ మహిళలకు ఉచిత బస్సు, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు నేటికీ అమలుకు నోచుకోలేదు. వీటిపై కూడా ప్రజలు వారి అభిప్రాయాలను ఎమ్మెల్యేల ముందు స్పష్టంగా వెల్లడిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు త్వరితగతిన అమలు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయాలను ఎమ్మెల్యే ముందు ప్రజలు వివరిస్తున్నారు. ఇదిలా ఉంటే ఏడాదిలో ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు చేపట్టిన అభివృద్ధి పథకాలను కరపత్రాల రూపంలో ప్రింట్ చేసి అందజేస్తున్నారు. ఇక పశ్చిమ ప్రాంతంలోని యర్రగొండ పాలెం, గిద్దలూరు, మార్కాపురంలో తాగునీటి సమస్యలపై ఫిర్యాదులు వెల్లడవుతున్నాయి. మార్కాపురంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన మెడికల్ కాలేజీని పూర్తి చేయాలని ఆ ప్రాంతంలో ప్రజలు కోరుతుండగా ఎక్కువ శాతం మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యేలతో ప్రజలు గట్టిగా ప్రస్తావిస్తున్నారు. ఇప్పటికీ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ఆయా పార్టీల ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు ఉదయం, సాయంత్రం ప్రజలతో మమేకమై తిరుగుతున్నారు. ఎమ్మెల్యేలు కూడా ఆ పార్టీ ఆదేశాల మేరకు ఎక్కువ సమయం ప్రజలతోనే మమేకమవుతున్నారు. మరోవక్క పార్టీ బలోపేతంపై కూడా దృష్టి సారించి మండలాధ్యక్షులు దగ్గర నుంచి ప్రజా సంఘాల కమిటీలు, గ్రామ అధ్యక్షులు, సంస్థాగత వ్యవహారాలపై కూడా నాయకులు దృష్టి సారించారు.

పాలంక పుణ్యక్షేత్రానికి తరలిన భక్తులు

- ఫారెస్టు అధికారుల తనిఖీలు
- ఉచిత వైద్య శిబిరం, అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేసిన సంఘాలు



విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నల్లమల కొండల మధ్యలో వెలసిన పాలంక వీరభద్ర పుణ్య క్షేత్రానికి ఆదివారం భక్తులు భయలుదేరారు. తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వాహనాల్లో బయలుదేరారు. యర్రగొండపాలెం నుంచి భక్తులు వాహనాలకు పూజలు నిర్వహించి పయనమయ్యారు. అటవీ ప్రాంతంలో ఈ పుణ్యక్షేత్రం ఉండడంతో సరైన వసతులు ఉండవు. దీంతో పట్టణం నుండే అన్ని రకాల సరుకులను తీసుకెళ్లారు. స్వామి కరుణ కోసం నలుమూలల నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా వాహనాల్లో బయలుదేరారు. మార్గమధ్యలోని గంజివారిపల్లి సమీపంలోని శాంతినగర్ వద్ద ఫారెస్టు అధికారులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేపట్టారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పలు చోట్ల పలు సంఘాల నాయకులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అల్పాహారాలు, భోజనాలను ఏర్పాటు చేశారు. పాలంక క్షేత్రంలో భక్తులకు ఆరోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జగ్రత్తగా వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్లను సిద్ధం చేశారు. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో రాత్రి వెల్లల్లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి అక్కడే జాగారం చేసి సోమవారం భక్తులు తిరుగు ప్రయాణం అవుతారు.

క్యాన్సర్‌పై ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర - కనిగిరి : హెచ్‌సిజి, ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ అలాగే జనని ఛారిటబుల్ ట్రస్ట్ నందు శనివారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ అళ్ళ దీప్తి సుమారు ఇరవై మంది క్యాన్సర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో తొమ్మిది మందికి క్యాన్సర్ పరీక్షలు చేసి నలుగురిని మేరుగైన వైద్య చికిత్సల కోసం హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ కు సిఫారస్ చేసారు. డాక్టర్ దీప్తి మాట్లాడుతు ఎన్టీఆర్ వైద్య సేవాపథకంతో క్యాన్సర్ సెంటర్ ఒంగోలు నందు ఉచిత వైద్యం చేయడం జరుగుతుందని కనిగిరి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దీప్తి తెలిపారు.

వృద్ధులకు భోజనాల పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : న్యూ లైఫ్ హోలీ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనాధలకు, వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు. ప్రతి ఆదివారం అనాధలకు నిర్వహించే భోజన పంపిణీలో భాగంగా టంగుటూరు గ్రామంలోని పరిసర ప్రాంతాలలోని అనాధలకు, వృద్ధులకు, నిరుపేదలకు, యాచకులకు భోజనం ప్యాకెట్స్, వాటర్ బాటిల్ ఇచ్చి వారి ఆకలి తీర్చడం జరిగింది. ఈ ఆదివారం స్పాన్సర్ చేయడానికి ముందుకువచ్చిన హోలీ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా వారిని పలువురు అభినందించారు.

మహనీయుని సేవలు మరువలేనివి

అరుందతీ నగర్ యూత్ ఫోర్స్

విశాలాంధ్ర-టంగుటూరు : మహనీయుడు బాబు జగజీవన్ రామ్ సేవలు మరువలేనివని అరుందతీ నగర్ యూత్ సభ్యులు అన్నారు. ఆదివారం బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి దళిత ఉప ప్రధాని దళితుల ఆశాజ్యోతి బాబుజీ అతనొక నిశ్శబ్ద విప్లవమని, ఏ శాఖలో ఉన్నా అందుకు న్యాయం చేస్తూ దానికి ఇంకా ఎక్కువగా, ఈ శాఖ నా దళిత జాతికి ఏవిధంగా ఉపయోగపడుతుంది అని అహర్నిశలు దేశం కోసం జాతి ఎదుగుదల కోసం శ్రమించిన శ్రమజీవి అన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతీ నగర్ యూత్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని ప్రేమజంట ఆత్మహత్య

విశాలాంధ్ర-కొమరోలు : ఉరివేసుకొని జంట ఆత్మహత్యకు పాల్పడగా కేసు నమోదైన సంఘటన మండలంలోని అక్కపల్లె వద్ద ఆదివారం జరిగింది. ఎస్సై జె.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన కంబగిరి రాముడు, భారతి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. కానీ అప్పటికే భారతికి వేరే వ్యక్తితో వివాహం జరగడంతో పెద్దలు వీరిని మందలించారు. భారతి భర్తకు సుమారు రెండు సంవత్సరాల నుంచి దూరంగా ఉంటూ పుట్టింట్లో ఉంటుంది. రాముడికి వరసకు భారతి చెల్లెలు కావడంతో పెద్దలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురిని విడదీస్తారని భయంతో నంద్యాల నుంచి శనివారం రాత్రి కొమరోలు మండలం అక్కపల్లె సమీపంలోకి వచ్చి భారతి, రాముడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడు ఆత్మహత్య చేసుకునే ముందు వాట్సాప్‌లో ఆత్మహత్య చేసుకున్న లోకేషన్‌ని తండ్రికి వాట్సాప్‌లో పంపి ఆత్మహత్య చేసుకున్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు వెల్లడించారు.

మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

విశాలాంధ్ర-ముండ్లమూరు : కులమతాలకు అతీతంగా, మతసామ రహస్యానికిప్రతీకగా మొహర్రం వేడుకలు ముండ్లమూరు మండలంలోని పులిపాడు గ్రామంలో ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా గ్రామంలోని చావిళ్లను శుభ్రం చేసి పీర్లను కొలువుదించారు. సావిడలను విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అగ్నిగుండా లను తవ్వారు. రెండు రోజులు పాటు సరిగెత్తు కార్యక్రమాలుజరుగుతాయి. ఈ వేడుకల్లో హిందూ ముస్లింలు కలిసి పీర్ల చావిడిలో పూజలు చేస్తారు.

సహజానంద స్వామి దేవాలయంలో మంత్రి పూజలు

విశాలాంధ్ర-కొండపి : కొండపి మండలం పెట్లూరు గ్రామంలోని శ్రీ సహజానంద భారతి స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలి ఏకాదశి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దేవస్థానంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి స్వామికి, సత్యకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రితోపాటు చౌట పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వేముల మల్లికార్జున, తానికొండ ఆంజనేయులు తోపాటు పెట్లూరు గ్రామాని చెందిన టిడిపి నాయకులు ఎం కోటేశ్వరరావు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దద్దాల'కు సత్కారం

విశాలాంధ్ర - కనిగిరి : ముద్ద బాబు, సంగు వెంకటేశ్వర రెడ్డి కనిగిరి నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ను ఆదివారం స్థానిక వైయస్ఆర్ సిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. కనిగిరి మండల పార్టీ కమిటీలో నూతనంగా మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ముద్ద బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా సంగు వెంకటేశ్వరరెడ్డి నియమితులైన సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపి దుశ్శాలువతో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడాలని అన్నారు. అనంతరం ముద్ద బాబు, సంగు వెంకటేశ్వర రెడ్డి లను ఇంచార్జ్ దద్దాల అలాగే రాష్ట్ర వాలంటీర్ విభాగం జనరల్ సెక్రటరీ ఆవుల భాస్కర్ రెడ్డి దుశ్శాలువ, పూల దండలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవుల భాస్కర్ రెడ్డి, మూలె గోపాల్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, వడ్డే రవి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, గుత్తికంటి విజయ్ పాల్, ఆవుల అంకిరెడ్డి, భీమిరెడ్డి వెంకటేశ్వర్లు, ముద్ద ఎబినేజర్, వంగేపురం మార్క్, ముద్ద జీవరత్నం, నేలపాటి భాస్కర్, ముద్ద నాగేశ్వరరావు, ముద్ద యేసు, పలుకూరి కిషోర్, పాటిబండ్ల ఆదాము, గాలి తిరుపాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - కనిగిరి : విశాఖపట్నం వైయస్సార్సీపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు. సంవత్సర కాలంగా మహిళలకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం రుషికొండ ఏ1 కన్వెన్షన్ హాల్ లో విశాఖపట్నం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా నిరుద్యోగ యువతీ యువకులను చంద్రబాబు నాయుడు మోసం చేశారని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 3 వేలు చొప్పున ఏడాదిలో 36 వేలు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా గత సంవత్సరం ప్రతి విద్యార్థికి 15000 వేల చొప్పున అమ్మ ఒడి ఇవ్వకుండ మహిళలకు మోసం చేశారని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న 1500 అవి కూడా ఇవ్వలేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదైన ఒక్క హామీని కూడా అమలుచేయలేదని అన్నారు. పేద ప్రజల సంక్షేమం జగన్ తోనే సాధ్యమని కదిరి బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, శాసన మండలి సభ్యులు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాబా పాదుకలను దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-మార్కాపురం : గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి నుండి శ్రీ సాయినాథుని పాదుకలు ఆదివారం పట్టణానికి చేరుకున్నాయి. సాయి పాదుకలను భక్తుల దర్శనార్థం సాయి బాబ ఆలయంలో ఉంచారు. ఈ సందర్భంగా పాదుకలను దర్శించుకునేందుకు భక్తుల పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. భక్తుల సందర్శనార్థం ఆలయ కమిటీ సెక్రటరీ గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో ప్రజల సందర్శనార్థం బాబా పాదుకలను ట్రాక్టర్‌పై పట్టణంలోని నాలుగు మాడ విధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ ఊరేగింపునకు ముందు శ్రీ అమలక లక్ష్మీ నారాయణ స్వామి కోలాట బృందం నిర్వాహకురాలు గుంటక వనజాక్షి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ను భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. అలాగే ఈ ఊరేగింపులో భక్తులు సాయిబాబా జెండాల చేత బట్టి జై సాయిరాం, జై బాబా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సెక్రటరీ గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ విశ్వ మానవాళి ని సన్మార్గంలో పయనించాలంటే ఒక్క సాయి తత్వమే శరణ్యమని అన్నారు. షిర్డీ నుండి భక్తులను కనువిందు చేసేందుకు పాదుకలు ఇక్కడకు రావడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పశు వైద్యశాలకు 30 కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా బహుళార్ధక పశు వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ ఒంగోలు వారు సంతపేటలోని బహుళార్ధ పశు వైద్యశాలకు 30 కుర్చీలు బహూకరించారు. 22 వేల రూపాయలు ఖరీదు కలిగిన కుర్చీలను వారి కార్యాలయంలో వసతి కొరకు కుర్చీలను బహు కవరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఒంగోలు సభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు మేయర్ సుజాత, ప్రకాశం జిల్లా పశువైద్యాధికారి రవికుమార్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్ అధ్యక్షులు అళ్ల వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు నాదెండ్ల చంద్రశేఖర రావు ఉపాధ్యక్షులు నామినేని మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, సభ్యులు మండవ శ్రీనివాసరావు, మోపర్తి సాంబశివరావు, గుండ్ల వరపు కోటేశ్వరరావు, బోడపాటి కోటేశ్వరరావు మొదలు కుర్చీలు బహుకరణలో పాల్గొంటారు.

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగ

విశాలాంధ్ర -తాళ్లూరు: తెలుగు వారి తొలి పండుగ తొలి ఏకాదశి పండుగను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తొలి ఏకాదశి కావటంలో ఆలయాలను భక్తులు సందర్శించి తమ ఇష్టదైవంకు పూజలలో నిమగ్నమైనారు. బొద్దికూరపాడులోని శ్రీ గంగా పర్వతి వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయం, శ్రీదేవి భూదేవి సమేత మాధవస్వామి దేవాలయం, గుంటిగంగా భవాని అమ్మవారి ఆలయం, శివాలయం, మాధవరం నీల కంఠేశ్వర స్వామి ఆలయం, అగస్త్యేశ్వర ఆలయంలో, కొత్త పాలెం పోలేరమ్మ, సాయి బాబ ఆలయం, తాళ్లూరు శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయం, లక్కవరం క్రిష్ణ స్వామి ఆశ్రయంలతో పాలు పలు దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో సందర్శించారు. ఆలయ పూజారురు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. బొద్దికూరపాడులో స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు.

ఏఐటీయూసీ దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : జులై 9న నిర్వహించే ఏఐటియుసి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో దేశ వ్యాప్త సమ్మె గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో అశేష ఉద్యోగ, కార్మిక, రైతు శ్రేణులు భాగస్వాములు కావాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అమలు చేయాలన్నారు. ఎన్ పీఎస్ అండ్ సీపీఎస్ పెన్షన్ విధానాలు రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి పి.ఎఫ్., ఇ.యస్.ఐ, గ్రాట్యూటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టబద్దం చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పట్టణాలలో కూడా అమలు చేసి 200 పని రోజులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్కే కాశీం పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పిసీపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బూత్ యూనిట్ ఇన్చార్జిలతో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాలు రైతు సంక్షేమ పథకం అధికారం పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-ఒంగోలు : జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని ఒంగోలులో ఆదివారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ఫౌండేషన్ ఆఫీస్ లో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి కల్యాణ్ చక్రవర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే" అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన గొప్ప మహనీయులు అని, అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జి అని కొనియాడారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిలో ఉందని ఎన్డీయే కూటమి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాంబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిల్లి రాజేశ్, బీజేపీ ఒంగోలు మండలం - 5 అధ్యక్షులు వంశీకృష్ణ, బీజేపీ, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్సీ విద్యార్థులు ఖాతాలు సరిచూసుకోవాలి

- జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: ఎస్సీ విద్యార్థులు తమ బ్యాంకు ఖాతాల నంబర్లు సరి చూసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, నోడల్ అధికారి లక్ష్మా నాయక్ కోరారు. తల్లికి వందనం నిధులను 1వ తరగతి విద్యార్థులకు వారి తల్లుల ఖాతాలకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఖాతాలకు ప్రభుత్వం నగదు జమ చేస్తుందని చెప్పారు. బ్యాంకు, ఆధార్, ఎన్‌పీ సీఐ పోర్టల్‌లో ఈనెల 8వ తేదీ లోపు అనుసంధానం చేసుకొని సంబంధిత కాపీని వేల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్' డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు జిరాక్స్ కాపీని అందించాలని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ నేత కె.హనుమంతరావు

విశాలాంధ్ర-దర్శి : దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంత రావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సీపీఐ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 నిర్ణయించి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పీఎస్, సిపిఎస్ పెన్షన్ విధానానికి బదులు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా జులై 9 వ తేదీన కార్మికుల కోసం కర్షకుల కోసం రైతుల కోసం సమ్మె బాట పట్టాయని ఈ సమ్మెలో కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు, మున్సిపల్ వర్కర్స్, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు ఆర్టీసీ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేసి కార్మికుల ఐక్యతను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఏఐటియుసి జిల్లా నాయకులు సింగరకొండ శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు, వి శ్రీను, బిజ్జాల శ్రీను, శివయ్య, ఆరునూరి బాబు, ఇత్తడి ఇర్మియా, గొంగటి శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ మహాసభను జయప్రదం చేయాలి

- జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 23వ తేదీన అద్దంకిలో తలపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు.ఆదివారం అద్దంకి పట్టణంలోని సీపీఐ కార్యాలయం (భూపేష్ భవన్) లో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు.మహాసభ సందర్భంగా 23వ తేదీ అద్దంకి పట్టణంలో మహాసభ ప్రదర్శన భారీ ర్యాలీ బహిరంగ సభ, ప్రతినిధుల సభ ఉంటుందన్నారు.ర్యాలీ ప్రదర్శనకు బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ కే.రామకృష్ణ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవివి ప్రసాద్,సిహెచ్ కోటేశ్వరరావు తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.అద్దంకి నియోజకవర్గంలోని సీపీఐ నాయకులు,కార్యకర్తలు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు అందరూ ప్రదర్శనకు ర్యాలీకి బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని సింగరకొండ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కేఎల్ఈ ప్రసాద్,మహాసభ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మల పూర్ణ చంద్రశేఖర్,కోమటి గుంట జనార్ధన్, వసంతరావు, వినుకొండ మల్లికార్జునరావు,యాకోబు,దిలీప్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్.ఆర్ అండ్ పీ.ఎం హైస్కూల్ హెడ్ మాస్టర్ బి.సాల్మన్,ఉపాధ్యాయుడు సురేష్‌ల అభ్యర్థన మేరకు ఎన్.ఆర్ అండ్ పీ.ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థుల మధ్యాహ్న భోజనం నిమిత్తం రూ.27 వేలు విలువ చేసే 300 స్టీల్ ప్లేట్లను విద్యార్థులకు అందించారు.వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణ మూర్తి,డివి సురేష్,వలివేటి మురళీకృష్ణ,శీరాం రమేష్,చెన్న నారాయణ, జాలాది కృష్ణ,లక్ష్మీ ప్రతాప్,డాక్టర్ బాబూరావు, రమేష్, ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్,ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి,సురేష్, జయచంద్ర బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భక్తశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : తొలి ఏకాదశి పండుగ సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏల్చూరులో కొలువుదీరిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అర్చ కులు డాక్టర్ వినుకొండ సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో అబి .షేకాలు, అర్చనలు చేశారు.పట్టువస్త్రాలు,పూలతో సుంద రంగా అలంక రించారు.భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా దేశమ్మ తల్లి,పోలేరమ్మ, అంకాళపరమేశ్వరి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.సంతమాగులూరులో శివాలయంలో, మిన్నెకల్లులోని బాలా త్రిపుంసుందరిదేవి,కామేపల్లిలో వేంకటేశ్వర స్వామి, వెల్లల చెరువులో గంగమ్మ తల్లి,కుందుర్రులోని శివాలయంలో ఏకాదశి పూజలు జరిపారు.

పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలి

బాపట్ల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనుల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా సీనియర్ పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ ముఖ్యంగా పంచాయతీలలో సరిపడ నిధులు లేకపోవడంతో పారిశుద్ధ్య పనుల్లో కీలక పాత్ర పోషించే క్లాప్ మిత్రాలకు ఇచ్చే నెల జీతం రూ.6000లు తక్కువగా ఉన్నందున ఎక్కువ మంది ముందుకు రావడంలేదన్నారు.వారికి ప్రభుత్వమే నెలకు పదివేల రూపాయలు చొప్పున నేరుగా చెల్లించాలని,ప్రస్తుతం పాత రిక్షాల స్థానంలో ఇ-ఆటోలు,ట్రాక్టర్లు మంజూరు చేయాలని ఆదివారం బాపట్ల ఎన్జీవో హోంలో జరిగిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ కార్యదర్శిని గ్రామ పంచాయతీ విధులకు మాత్రమే పరిమితం చేసి సచివాలయ డిడివో బాధ్యతలు నుంచి తొలగించాలని అన్ని ప్రభుత్వ శాఖల సర్వేలను చేయించే బాధ్యత ఒక పంచాయతీ కార్యదర్శికి మాత్రమే అప్పగించడం వలన పని ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు.ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శుల పనితీరు అంచనా వేయడం సమంజసం కాదని,చెత్త సేకరణ నిరంతర ప్రక్రియ గనుక పారిశుధ్యం లోపించిందనే పేరుతో ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ లాంటి చర్యలు తీసుకోవడం అన్యాయం అన్నారు.దీనిలో భాగంగా వేటపాలెం మండలం పుల్లరిపాలెం పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారని ఆ సస్పెన్షన్ ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం తరపున డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఏర్పాటు నిమిత్తం 25 మండలాల నుంచి ఒక్కొక్క ప్రతినిధిని సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి వివిధ మండలాల సీనియర్ పంచాయతీ కార్యదర్శులు డి.మురళి బాపూజీ, డి.సుజాత, ఎం.శ్రీనివాసరావు,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

బాబుజగజ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

మద్దులూరి గౌరీ అమర్నాథ్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని నియోజకవర్గ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ అన్నారు.పట్టణంలో స్థానిక ముక్కోనప్ప పార్క్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి గౌరీ అమర్నాథ్ పూలమాలలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో ఒకరు బాబూ జగ్జీవన్‌రామ్ ఒకరిని అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకున్నారన్నారు.జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని,దేశ రాజ కీయాల్లో ఒక సరికొత్త నినాదంగా మారిన వ్యక్తినీ,బ్రిటిషర్స్ 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకువస్తున్న సందర్భంలో ఆల్ ఇండియా అణగారిన వర్గాల సమాఖ్యను ఏర్పాటు చేసి దళిత బహుజన వర్గాలను జాతీయ స్థాయిలో ఐక్యపరచే కార్యాచరణకై ఉద్యమించారన్నారు.దేశ రక్షణ శాఖ మంత్రిగా ఆయన కార్యసాధన ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. దేశ ప్రజల చేత 'బాబూజీ' అన్న పిలుపు పొందిన గౌరవం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే దక్కిందనీ ఒకరు మహాత్మాగాంధీ కాగా,మరొకరు బాబూ జగ్జీవన్ అని,నేటి రాజకీయ నాయకులు ఆయన్ని ఆదర్శంగా తీసుకుని పరిపాలన కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరుపు జనార్ధన్,చీరాల మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం,కౌన్సిలర్ సుబ్బయ్య,గుమ్మ వెంకటేశ్వర్లు,జనసేన నాయకురాలు పద్మిని,వంశి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేణుబాబు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక అంబేద్కర్ నగరకు చెందిన వైసీపీ నాయకులు జగన్నాథం వేణుబాబు అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతున్నారు. పర్చూరుకు చెందిన వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు విషయం తెలుసుకొని వేణుబాబుకు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులు కోటాకు ధన్యవా దాలు తెలిపారు.వారితో పాటు షేక్ బాజీబాబు, తానికొండ జయానంద్,దావల వీరయ్య తదితరులు ఉన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో సమీప క్లబ్బులైన చీరాల,వేటపాలెం,బాపట్ల,పర్చూరు,ఇంకొల్లు ,పంగులూరు,క్షీరపురి చీరాల క్లబ్బుల యొక్క కార్య నిర్వాహకుల శిక్షణా శిబిరం స్థానిక రోటరీ భవనంలో ఆదివారం క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సహాయ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా 3150లో వివిధ హోదాల్లో గల రొటేరియన్స్ పాల్గొని రాబోవు 2025-2026 సంవత్సరానికి నిర్దేశించిన ప్రణాళికలను తెలియపరుస్తూ అనుసరించవలసిన విధానాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి రోటరీ జిల్లా 3150 నుండి పాస్ట్ డిస్టిక్ గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్,కెఎస్ఆర్ కె ప్రసాద్,జేవి మోహనరావు,చిలుకూరి శ్రీనివాసరావు, అనిల్ చక్రవర్తి,పంగులూరి విష్ణుబాబు,వివిధ క్లబ్బుల ప్రతినిధులు,పర్చూరు రోటరీ క్లబ్ సభ్యులు కోమటి ఆంజనేయులు,పంబి సదానంద రెడ్డి,కొల్లా నరేంద్ర కుమార్,పాబోలు ఉదయ్ భాస్కర్,కోటా శ్రీనివాసరావు,మున్నంగి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం,అభివృద్ధి

బొమ్మిడి రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం నిర్వహించిన సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో అయన పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు.ఈ సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తోందన్నారు.రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళుతున్నారన్నారు.యువత,మహిళ , రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఊసవరపు వెంకట రమణ,మెరైన్ మెకానిజెడ్ బోటు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నాయుడు నరసింహామూర్తి,టీడీపీ గ్రామ నాయకులు కొత్వాల్ ఫరూక్ జానీ,బొమ్మిడి నరసింహారావు,కాగిత ఎసొబు,దాసరి బిక్షాలు,టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు సేవలు వెలకట్టలేనివి

ఆర్టీసి ఇ.యు రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర - బాపట్ల : ఏపియస్ ఆర్టీసీలో 36 ఏళ్లు కండక్టర్‌గా విధులు నిర్వర్తించి గత నెల 30న పదవీ విరమణ పొందిన ఆర్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు అభినందన బాపట్లలో యం.యస్.ఆర్.కళ్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజేఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ వై.శ్రీనివాస రావు 36 సంవత్సరాలుగా యూనియన్‌కి చేసిన సేవలను కొనియాడారు.అలాగే ఆర్టీసీలో రిటైరైన ఉద్యోగులకు, మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ లీవ్ ఎన్ క్యాష్మెంట్ సెటిల్మెంట్ చెల్లింపులు సంవత్సరాలు గడుస్తున్నాసరే చెల్లింపులు జరగక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికి విలీనంకు ముందున్నటువంటి రిటైర్డు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య మాట్లాడుతూ ఆర్టీసిలో ఆరేళ్ల పదోన్నతులు వస్తాయని ఎదురు చూస్తునే రిటైర్ అయిపోతూ ఆర్థికంగా ఉద్యోగులు నష్టపోతున్నందున ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ అటు ప్రభుత్వం వద్ద,ఇటు ఆర్టీసి యం.డీతో చేసిన కృషిమేరకు ప్రస్తుతం పదోన్నతలకు సంబంధించి ఫైలుకు కింద స్థాయి అధికారులు, రవాణామంత్రి అనుమతించి ముఖ్యమంత్రి అనుమ తి కోసం పదోన్నతలు ఫైల్ ఆగి ఉంద వెంటనే ముఖ్యమంత్రి అనుమతులు ఇచ్చి 3000 మంది ఆర్టీసి ఉద్యోగులకు న్యాయం చేయాలని మనవి చేశారు. ఇ.యు రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి జి.నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఇవ్వలనుకున్న ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ అమలు చేయకముందే ప్రస్తుతాని వెంటనే ఆర్టీసి ద్వారా నిర్వహించేలా 3000లు ఆర్టీసి బస్సులు కొనుగోలుచేయాలన్నారు. జిల్లా ఏపిజెఏసి అమరావతి చైర్మన్ సురేష్,ఆర్టీసి ఇ.యు రాష్ట్రకోశాధికారి యం.డి.ఏ.సిద్దిక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మందపాటి శంకరరావు, రాష్ట్రకార్యదర్శి యన్.వి.కృష్ణారావు,రాష్ట్ర సహాయకార్యదర్శి బి.టి.వలి, నెల్లూరు జోన్ జోనల్ అధ్యక్ష,కార్యదర్శి వాకారమేష్, దాసరి బాబుశ్యామ్యూల్, బాపట్ల జిల్లా అధ్యక్షులు పసుపులేటి చిరంజీవి,గుంటూరు జిల్లా కార్యదర్శి ఇ.విజయ్ కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు ఖాజా, కార్యదర్శి జి.తిరపతిరావు,అలాగే బాపట్ల జిల్లా ఏపిజెఏసి అమరావతి చైర్ పర్సన్ పి.రజినీ,డిపో అధ్యక్షులు సి.హెచ్.చంద్రశేఖర్,కార్యదర్శి వై.నర్సింహారావు,గ్యారేజ్ సెక్రటరీ ఏ. చలపతిరావు, రాష్ట్రసహాయ కార్యదర్శి బి.టి.వలిఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అన్ని డిపోలు,గ్యారేజ్‌లకు చెందిన నాయకులు,మహిళా కార్యకర్తలు ఉద్యోగులు పాల్గొన్నారు.

పీర్ల చావిడిలో నిప్పుల గుండం ఏర్పాటు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మొహర్రం వేడుకల్లో భాగంగా ఏల్చూరు పీర్ల చావిడి వద్ద ఆదివారం నిప్పుల గుండం ఏర్పాటు చేశారు.సోమవారం వేకువజామున భక్తులు పీర్లను ఎత్తుకొని మేళతాళాలు మధ్య నిప్పుల గుండం చుట్టూ నృత్యం చేస్తారు.నిప్పుల కనుకలపై నడిచి తమ భక్తి పారవశ్యం చాటు తారు.ఈ వేడుకలు తిలకించేందుకు కులమతాలకు అతీతంగా ప్రజలు అందరూ చావిడి వద్దకు చేరుకుంటారని ముస్లిం కమిటీ నిర్వాహకులు,మత పెద్దలు తెలిపారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహించాలని సంతమా గులూరు ఏఎంసీ చైర్మన్ తేల్రపోలు రమేష్ అన్నారు.ఇటీవల కాలంలో వివిధ క్రికెట్ టోర్నమెంట్లలో సత్తా చాటిన కొమ్మాల పాడుకు చెందిన వర్ధమాన క్రీడాకారులకు జిల్లా టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్.సిపాయి బాజీ మసూద్ చేయూత ఇచ్చా రు.తనవంతుగా క్రీడా దుస్తులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈసందర్భంగా అతిథిగా విచ్చేసిన రమేష్ చేతులు మీదుగా క్రికెటర్లకు జెర్సీ టీషర్టులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో చెన్నుపల్లి నాగూర్,కాలేషాగారి బుజ్జి,మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, ఈఆర్ ఉడ్,మెటల్ పఠాన్ ఈసా,సయ్యద్ కాశిం,బత్తినేని ఏడు కొండలు,మిన్నెకల్లు ఖాదర్ బాషా, రఫీ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రాబిస్ టీకాలు తప్పనిసరి

- పశువైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియ

విశాలాంధ్ర - నిజాంపట్నం : పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని కూచినపూడి పశు వైద్యాధికారి డాక్టర్ హేమ ప్రియ సూచించారు.ప్రపంచ జూనోసెస్ డే సందర్భంగా ఆదివారం కూచినపూడి పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుక్కల్లో సోకే యాంటీ రాబిస్ వ్యాధి చాలా భయంకరమైనదని చెప్పారు.ఈ వ్యాధి కుక్కల్లో సోకడం ద్వారా కుక్కలు కరిచిన పిల్లులు, గేదెలు,గొర్రెలు ద్వారా ఈ రాబిస్ వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశం ఉందన్నారు.ఈ రాబిస్ వ్యాధి కుక్క నోటి నుండి వచ్చే ఉమ్మి ద్వారా ఎవరికైనా వ్యాపిస్తుందని చెప్పారు.ఈ వ్యాధి కుక్కల్లో రాకుండా ఉండాలంటే యాంటీ రాబిస్ టీకాలను తప్పక వేయించాలను సూచించారు.ఈ యాంటీ రాబిస్ టీకాలు పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకో వాలని కోరారు. టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, ఎంపీటీసీ రామారావు,పశు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఏకలవ్యుని జయంతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : విలువ విద్యల్లో ఏకలవ్యుని మించిన ప్రతిభాశాలి లేరని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ,గిరిజన ఐక్యవేదిక ఏపీ,తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఉసవరపు వెంకటేశ్వర్లు,రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం శాఖ చైర్మన్ కె.గౌరీ శంకర్ అన్నారు.ఆదివారం నిజాంపట్నంలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఏకలవ్యుని జయంతి వేడుకలో ముఖ్య అతిథులుగా వారు హాజరై ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారు మాట్లాడారు. ఏకాగ్రతతో విలువిద్య అభ్యసించి,ఆ విద్యల్లో రాణించిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడని చెప్పారు.గురువు విగ్రహాన్ని ఎదురుగా పెట్టుకుని విలువ విద్యను నేర్చుకున్న ధిశాలి ఏకలవ్యుడు అని,అంతగొప్ప విద్య నేర్చుకున్న ఏకలవ్యుడు గురుదక్షిణగా తన బొటన వేలు నరికి ఇచ్చి గురువు ఆజ్ఞను శిరసా వహించిన గొప్ప వ్యక్తి ఏకలవ్యుడని కొనియాడారు.ఎరుకుల సంఘీయులు ఏకలవ్య జయంతిని ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు.అనంతరం బొమ్మిడి రామ కృష్ణ,కె.గౌరీ శంకర్, ఉసవరపు వెంకటేశ్వర్లుల ఆర్థిక సహకారంతో క్యాన్సర్ వ్యాధితో బాధప డుతున్న ఓ వ్యక్తి కుటుంబానికి బియ్యం,నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఉసవరపు వెంకటర మణ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమామ్ ఖాన్, బోటు యూనియన్ నాయకులు నాయుడు నరసింహామూర్తి,గిరిజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, గిరిజన ఐక్యవేదిక నాయకులు ఊసరపు సత్యనారాయణ,ఊసరపు సూరిబాబు,దాసరి బిక్షాలు,కట్టా నాంచారయ్య,కట్టా చుక్కయ్య,కట్టా శ్రీరాములు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆది వారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ కార్యాల యంలో,రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయా ల్లో,తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలు అర్జీలను ఇవ్వవచ్చునని తెలియజేశారు.అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వీడాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలియజేశా రు.ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని తెలియజేశారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి ఎన్ డి ఏ కూటమి నాయకులు పూల మాలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి రమణయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, గౌస్ బాషా (నబిసా), హాజీ గౌస్, ఇర్రి శ్రీనివాసులు, నర్సింగ్ సాంబయ్య, తోట రవి, మండల రమణయ్య, బత్తుల సత్యం, ముబీన మౌలాలి, విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, తెలుగు దేశం, బిజెపి, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

నడక ఆరోగ్యానికి ఎంతో మేలు

విశాలాంధ్ర -ఒంగోలు: స్థానిక హోటల్ వర్మ గ్రాండ్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజెన్స్ 2025 - 26వ సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా గ్రంధి పార్థసారథి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, కోశాధికారిగా పద్మనాభుని నందకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజెన్స్ అన్ని స్థానాలలో ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వపు అధ్యక్షులు గోపాలకృష్ణ, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, తాత అశోక్, పోకూరి నవీన్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,**Noorjahan Begum**, W/o. Moghul Shahen Sha Baig, R/o. D.No.11-16-150/1A, 9th ward, Railpet, Repalle, VTC: Aravapalle, PO. Repalle, Sub-Dist., Repalle, Old District Guntur, at present Bapatla Dt., Andhra Pradesh State-522265, Mobile No: 9849848017, have stated that My name is Noorjahan Begum, after my marriage as **Noorjahan Begum @ Moghal Noorjahan (New Name)**. Hence forth I am being also called as **Moghal Noorjahan** for all purpose.

సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-టంగుటూరు : వైసీపీ ఐదు ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి,సంక్షేమం మేం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మర్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.స్వామి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. ఫించన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్ కి 5 ఏళ్లు పడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం. మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం, కానీ జగన్ గత 5 ఏళ్ల పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌తో పేదల ఆకలి తీర్చితే జగన్ అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారు. పి 4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని మంత్రి అన్నారు.

విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పాలపర్తి ప్రవీణ్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వైఎస్‌ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పాలపర్తి ప్రవీణ్ చందు నియమితులయ్యారు. ఆ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం పత్రికా ప్రకటన విడుదల చేసింది. తొలినుంచి వైసీపీలో క్రియాశీలకంగా ఉంటూ విద్యార్థి విభాగంలో జిల్లా కమిటీకి ప్రాతినిధ్యం వహించారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబుకు సన్నిహితులుగా ఉంటూ పార్టీలో గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయనకు ఈ పదవి దక్కటంపై పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ చెందు మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగ నాగార్జునకు మండల పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ నూతన అధ్యక్షుడిగా పార్థసారధి

విశాలాంధ్ర -ఒంగోలు: స్థానిక హోటల్ వర్మ గ్రాండ్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ 2025 - 26వ సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా గ్రంధి పార్థసారధి, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, కోశాధికారిగా పద్మనాభుని నందకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ అన్ని స్థానాలలో ముందు ఉండాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ పూర్వపు అధ్యక్షులు గోపాలకృష్ణ, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, తాత అశోక్, పోకూరి నవీన్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చర్చి పనులను పరిశీలించిన 'దద్దాల'

విశాలాంధ్ర-సిఎస్ పురం : సిఎస్ పురం మండలం పెదరాజుపాలెం ఎస్సీ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న చర్చి పనులను ఆదివారం కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పరిశీలించి పనులు సాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ చర్చి నిర్మాణం కొరకు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గతం లో రూ. 1,00,000 విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌ని స్థానికులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డును మార్చాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం కె.వి. అగ్రహారం వద్ద చీమకుర్తి మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ మార్చాలని గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని మరియు పొల్యూషన్ నుండి కాపాడాలని అగ్రహారం గ్రామ ప్రజలు చెత్త డంపింగ్ వద్ద నిరసన తెలియజేశారు. చీమకుర్తి మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ కె.వి అగ్రహారం గ్రామం నివాసాల దగ్గర ఏర్పాటు చేయడం వల్ల రోజువారి చెత్తను తగలబెట్టడం వల్ల దాని నుండి వచ్చేటువంటి దట్టమైన పొగ మంచు లాగా గ్రామం మొత్తం అలుముకుని గ్రామ ప్రజలకు,చిన్న పిల్లలకు వృద్ధులకు,ఊపిరితిత్తుల సమస్యలు,జలుబు,దగ్గు, తలనొప్పి,చర్మవ్యాధులు, కళ్ళ మంటలు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఇప్పటికే అనేకమంది అనారోగ్య సమస్యలతో హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని చెత్త డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుంచి తరలించాలని అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని యధావిధిగా చెత్త తగలబెట్టడం చేస్తూన్నారని, ఈరోజు దట్టమైన పొగతో గ్రామం మొత్తం అలుముకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెత్త డంపింగ్ యార్డ్ ని ఇక్కడి నుంచి తరలించాలని, ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వాడపల్లి ఏడుకొండలు, పల్లాపల్లి సుబ్బారావు,కోనంకి తిరుమల,తొట్టెంపూడి రామారావు,పల్లాపల్లి ఆంజనేయులు,పల్లాపల్లి ఏడుకొండలు,అనుకు శివ, పల్లాపల్లి ఆదినారాయణ, ప్రభాకర్,యానం సుబ్బారావు, గౌరబోయిన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సూపరిపాలన తొలి అడుగు ప్రచారం

విశాలాంధ్ర-వెలిగండ్ల: తెలుగుదేశం సుపరిపాలన లో తొలి అడుగులో భాగంగా మండలంలోని ఆదివారం ఇందిరాకాలనీ, బీసీ కాలనీలలో టిడిపి నాయకులు ఆకుల రాజ్‌కుమార్ ఇల్లులు తిరుగుతూ కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్కి వెంకటసుబ్బారెడ్డి, కారంపూడి శ్రీను, మోహన్, నారాయణ ,రఘునాథ్,షర్మిల, మన్నం మార్క్, దానియల్, జక్రయ్య,దారా నాగేష్,మత్తయ్య,జాని, వెంకటరావు, బాలకృష్ణ ,కొర్నెల్ టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

భక్తశ్రద్ధలతో తొలి ఏకాదశి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తొలి ఏకాదశి పర్వదినాన్ని మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈదర లోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారికి పూజారులైన శేషాబట్టరు అనంతచార్యులు, ఎస్ బి రవి కుమార్ అభిషేకాలు, అర్చనలు, సుప్రభాత సేవ, పంచామృతాలతో పూజలు చేశారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. పోలవరం, వేములు, మారెళ్ళ, పూరిమెట్ల, గ్రామాల లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

రాష్ట్రంలో సూపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ప్రజలకు సూపరిపాలన అందించే ఎ కైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు అన్నారు. ఆదివారం దర్శి మండలం, లంకోజన పల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, క్లస్టర్లు నానబాల అంకయ్య, రూపేనేని రామారావు, నారపుశెట్టి మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ సిద్దయ్య, టిడిపి నాయకులు ఎలుగొండారెడ్డి, సానె సుబ్బయ్య, గణపతి, ఫణిదపు వెంకట్రామయ్య, బెల్లం శ్రీను, వెంకట నారాయణ, వాసు, శ్రీనివాసరెడ్డి మరియు యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జి లు, లంకోజన పల్లి గ్రామ టిడిపి నాయకులు బాలగురవయ్య, నెహెమియా, మార్క్ తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక వ్రతాలు

విశాలాంధ్ర-పామూరు : తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థాన కళ్యాణమండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. సుమారు 150 మంది జంటలు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ కీర్తిశేషులు దర్శి సీతయ్య కుటుంబ సభ్యులు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈటీఆర్డి జి అర విందారెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు పాల్గొన్నారు.

చెవిటి,మూగ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చెవిటి మూగ పిల్లల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. సంతనూతలపాడు వాసవి క్లబ్ మరియు మహిళా క్లబ్ మాజీ అధ్యక్షులు గ్రంధి బద్రి నారాయణ మరియు పద్మజ వెంకట అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ కె ఆర్ బదిరుల చెవిటి మూగ పిల్లల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న అన్నం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో వేమూరు వెంకట శేషారావు, వేమూరి ఆంజనేయులు, పామిడి సుధాకర్, వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, జిల్లా ప్రతినిధి గంది ప్రసాదరావు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

గౌరీ అమర్నాథ్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ తోడుంటానని,అవసరమైన వారికి తన పూర్తి సహకారం అందిస్తానని టీడీపీ యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ స్పష్టం చేశారు.చీరాలలో మహాత్మా గాంధీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వయం ఉపాధి కల్పన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఉపాధి అవకాశాలు అందేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పి4 పథకం అమలు చేస్తోందన్నారు.యువతతో పాటు మహిళలు కూడా ఆత్మనిబ్బరంగా నిలబడేలా వివిధ కార్యక్రమాలను తీసుకొస్తున్నాం అన్నారు.ప్రతి ఒక్కరు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని గౌరీ అమర్నాథ్ అన్నారు.స్వయం ఉపాధి ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని ఆధారంగా చేసుకొని ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో అడుగులు వేయాలని సూచించారు.ఎవరికి ఏ సహాయం కావాలన్నా భయపడకుండా నేరుగా ఎమ్మెల్యే కొండయ్యను కలిసివచ్చి సమస్య చెప్పాలని కోరారు.ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా నాయకులు,అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.అనంతరం ఉపాధి అవకాశాలపై జాగ్రత్తలు,దరఖాస్తు విధానాలపై సొసైటీ ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలు కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం

విశాలాంధ్ర-కొల్లూరు : మొహర్రం పర్వదినోత్సవ వేడుకలు కొల్లూరులో అత్యంత భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రం కొల్లూరు జెండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను గ్రామంలోని ప్రధాన వీదుల్లో ఊరేగింపుగా తరలించారు. మహమ్మద్ ప్రవక్త మనువడు హజరత్ హుసేన్ రజి అల్లా ఉతాలాన్హు, అతని కుటుంబ సభ్యులు వీర మరణం పొంద డంతో వారి త్యాగానికి ప్రతీకగా మొహరం వేడుకలు జరుపుకున్నారు. తొలుత జెండా చెట్టు వద్ద భక్తులకు షరబత్ అందజేశారు. మొహరం వేడుకలలో కులమతాలకు అతీతంగా హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.

విద్యుత్ స్తంభంపై పిచ్చి మొక్కలను తొలగించాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెం జంక్షన్ వద్ద ఉన్న ఓ పెట్రోలు బంకు పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ పరివర్తకం సిమెంటు దిమ్మెకు నెర్రలుబారి పగుళ్లు ఏర్పడ్డాయి.ఏ క్షణంలో అయినా దిమ్మె కూలీపోయే పరిస్థితి నెలకొంది.అంతేకాకుండా పరివర్తకానికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన స్తంభాలు,విద్యుత్ తీగల చుట్టూ పిచ్చి మొక్కల తీగలు అల్లుకుపోయాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి దుస్థితికి చేరిన సిమెంటు దిమ్మె,స్తంభాలపై

అలుకున్న పిచ్చిమొక్కల తీగలను తొలగించాలని పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాలు నిలయంగా రాజ్యలక్ష్మి సినిమా హాల్ సెంటర్

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని స్థానిక రాజ్యలక్ష్మి పిక్చర్ ప్యాలెస్ సెంటర్లో నాలుగు కూడళ్ళు కలయికతో వచ్చే పోయే వాహన శోధకులు ఎటు వెళ్ళాలో తెలియక అయోమయంలో తరచూ ఇక్కడ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.పట్టణ పోలీస్ యంత్రాంగం ట్రాఫిక్ పోలీసులను నియమించాలని ఈ కోడళ్ళలో పైనుండి విద్యార్థులు కళాశాలలకు,పాఠశాలలకు వెళ్ళటం,ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు ఉరుకులు పరుగులతో వెళుతూ ఉంటారు.వచ్చే పోయే బస్సులు,లారీలు,కార్లు,ద్విచక్ర వాహనాలు,ఆటోలను తప్పుకొని వెళ్లాలంటే ఇక్కడ వాహనదారులు తడబడుతు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.ఇటీవల ఈ సెంటర్లో ఒక మహిళ ఎదురు వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనంపై నుండి పడి ద్విచక్ర వాహనం చీర,లంగాతో సహా 15 గజాల దూరం రోడ్డుపై ఈడ్చుకుంటూ పోవటంతో ఆ మహిళ నడిరోడ్డుపై వివస్త్రకు లోనై ఉండటం ఆ సెంటర్లో ఉన్న పురుషులు కళ్ళు మూసుకోవాల్సి పరిస్థితి ఇక్కడ నెలకొంది.ప్రమాదానికి గురైన మహిళ వివస్త్రకు గురై వెళ్లి తన చీరను చుట్టుకుంది.ఇలాంటి ప్రమాదాలు ఈ సెంటర్లో జరగటం సర్వసాధారణమైంది.సినిమా థియేటర్ సెంటర్ మలుపు కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని పట్టణ ప్రజలు వివరిస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ శాఖ వారు సిమెంట్ కరెంట్ స్తంభాలను ఈ రోడ్డుపై పడవేయడంతో రోడ్డు కుంచించుకుపోయింది.ఈ కోడళ్ళలోనే రేపల్లె-హైదరాబాద్,రేపల్లె-విశాఖ పట్నం,రేపల్లె-బెంగళూరు వెళ్లవలసిన ప్రైవేటు బస్సులు సాయంత్రం సమయంలో వరుసగా పెట్టడంతో ట్రాఫిక్ సమస్య తల ఎత్తుతోంది.ఈ కూడలిలో దగ్గరలోనే శ్రీచైతన్య,నారాయణ, విశాఖ,ఆదర్శ,ఏబిఆర్ కాలేజీలతో పాటు ఆంధ్ర రత్న,రాఘవ,ఓరియంటల్,హై స్కూల్స్ సమీపంలో ఉండటంతో ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది.పోలీస్ శాఖ నుండి ట్రాఫిక్ పోలీసులను ఇక్కడ నియమిస్తే రోడ్డు ప్రమాదాల నుండి సురక్షతంగా వాహనదారులు ఇంటికి చేరతారని పాలకులకు,సంబంధిత ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.స్థానిక మున్సిపల్ అధికారులు గాని ఆర్ అండ్ బి శాఖ అధికారులు గాని రోడ్డుపై ప్రమాద సూచికలు జీబ్రా లైన్స్ వేసి ఈ సెంటర్లో స్పీడ్ బ్రేకర్ కూడా ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్మిక సంఘాల సమ్మె సన్నాహక ఉమ్మడి సమావేశంలో జూలై 9న రేపల్లె పట్టణంలో జరిగే సమ్మె ప్రదర్శనలో కార్మిక వర్గం అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఉమ్మడిగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు,ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం వాణిశ్రీ, సిఐటియు నాయకులు సిహెచ్ మణిలాల్,రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఏం.శోభారాణిలు సమావేశంలో మాట్లాడుతూ దేశంలో కార్మికవర్గం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలుపై ఉమ్మడిగా తిప్పి కొడదామని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుచేయాలనీ,జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలనీ,కనీసవేతనం 26వేలు ఇవ్వాలనీ,ధరల పెరుగుదలకు పరిహారంతో పాటు 5 సంవత్సరాలకోసారి కనీసవేతనాల సవరణ చేయాలనీ,కేంద్రంలో 8వ వేతన

సంఘాన్ని రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని నియమించిఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అగ్నిపథ్ స్కీములను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరుతూ జరిగే ఈనెల 9 సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఉమ్మడిగా పిలుపుఇచ్చారు.ఉమ్మడి సమావేశంలో ఏఐటీయూసీ సిఐటియు,ఐఎఫ్టియు న్యూ కేంద్ర కార్మికసంఘాలు ఉమ్మడి నాయకులు ఏఐటియుసి రేపల్లె నియోజకవర్గం నాయకులు పి.బిక్షాలు,కోన శ్రీను, సీఐటీయూ నాయకులు కే.ఝాన్సీ,పి. విజయ్,కె.ఆశీర్వాదం,కే.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు చీరాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ముఖర్జీ ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక పథకాలలో కనిపిస్తాయన్నారు.ఆయన జీవితం, దేశభక్తి అందరికీ ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో గుద్దంటి భవాని, కెఎస్ వేంకటేశ్వరరావు, బక్క మనోహర్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాలలో భక్తులు తొలి ఏకాదశి పర్వదినం ఘనంగా జరుపుకున్నారు.వేకువ జాము నుంచి భక్తులు త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు కోటప్పకొండ,రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు రామకూరు గ్రామాలకు తరలి వెళ్లారు. చింతపల్లిపాడులోని అర్చకులు నారాయణ శ్రీనివాస్ ఆచార్యులు,స్థానిక శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీ విశ్వ వసు నామ సంవత్సర శుద్ధ ఏకాదశి అనగా తొలి ఏకాదశి విశేష సేవలు జరిగాయి.ప్రాతఃకాల సుప్రభాత తోమాల సేవలు మూల మూర్తి అర్చనలు తదుపరి మహిళ భక్తులచే విశేష అష్టాదశ భగవద్గీత పారాయణ విష్ణు చాలీసాలు పారాయణులు చేశారు. తీర్థప్రసాద వినియోగంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

విలేకరులు కావలెను



విశాలాంధ్ర దినపత్రికకు ప్రకాశం జిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
గిద్దలూరు, అర్థవీడు, తర్లుపాడు, హనుమంతునిపాడు, మర్రిపూడి, మద్దిపాడు, టంగుటూరు, జరుగుమిల్లి, రాచర్ల

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9849594492

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
మల్లయ్యలింగం భవన్, 1 టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద, ఈమనిపాలెం, ఒంగోలు